౧౯౩౩ వ సంవత్సరాంతమున మదరాసు రాష్ట్రమున ప్రకటింపబడుచుండిన వార్తాపత్రికల సంఖ్య ౨౩౩. ఇందుముఖ్యముగ గమనించవలసిన దేమనగా భాషలవారీగా పత్రికలసంఖ్య. ఇంగ్లీషులో ౯౦ పత్రికలు, తమిళములో ౧౧౩ పత్రికలు తెలుగులో ౭౮ పత్రికలు మళయాళములో ౧౩ పత్రికలు ప్రకటింపబడుచుండెను.

మద్రాసు రాష్ట్రముయొక్క జనసంఖ్య ౧౯౩౧ సంవత్సరపు జనాభా ప్రకారము ౪౬,౭౪౦,౧౦౭. ఈజనసంఖ్యప్రకారము చూచినచో మద్రాసురాష్ట్రములో ప్రతి ౨౦౦,౧౧ మందికి ఒకవార్తాపత్రికచొప్పున ఉండెనని తేలుచున్నది. మద్రాసురాష్ట్రములో తమిళము, తెలుగు ప్రధానమైనభాషలు. ఇంగ్లీషు విద్యావంతులకు మాత్రము వ్యవహారభాష. తమిళభాషలో వార్తాపత్రికలసంఖ్య ఇంగ్లీషుభాషలో ప్రకటింపబడు [illegible] తలదన్నియున్నది.

మనరాష్ట్రప్రభుత్వపరిపాలన నివేదికలలో ౧౩౪౧ వ ఫసలీనివేదిక(౧౯౩౧-౩౨)తర్వాత వెలువడినవేదిగాని యున్నట్లుకానరాదు. ఈనివేదికలో పైజెప్పిన మదరాసు ప్రభుత్వ పరిపాలనానివేదికలోవలె పూర్తి వివరములేవియు కానరావు ౧౩౪౦ వ ఫసలీలో ౭ పత్రికల ప్రచురణమునకుమాత్రమే అనుమతినిచ్చియుండ ౧౩౪౧ వ ఫసలీలో ౮ పత్రికల ప్రచురణమునకు అనుమతి యొసగబడెనని తెలుపబడియున్నది. అంతే. కాని సామాన్యముగా తెలిసినంతవరకు మనరాష్ట్రపత్రికలన్నియు కలిపి చూచినను ౩౦ ఉండునేమో! మనరాష్ట్రజనసంఖ్యలో దాదాపు సగమువరకు తెలుగుమాతృభాషగా గలవారు. తర్వాత మహారాష్ట్రము, కన్నడము వేర్వేరనదగిన రాజకీయభాషలు. ఉర్దూమాట్లాడువారు నూటికి ౧౦ మందిమాత్రమే. కాని పత్రికలస్థితి తలక్రిందుగానున్నది. తెలుగులో ఒక్కటే పత్రిక, మహారాష్ట్రములో నొక్కటే. కన్నడీలో అదియు పూజ్యము. రెండుడజనులవరకు ఉర్దూలోనేయున్నవి.

ఇట్లు మనరాష్ట్రమందు ముఖ్యమగు మాతృభాషలందు పత్రికలసంఖ్యతక్కువగనుండుటకు కారణములు స్పష్టములే. విద్యావిధానము ఉర్దూకు అధికమైన ప్రాధాన్యమునిచ్చుచున్నది. అందువలనముఖ్యభాషలలో విద్యావ్యాప్తితక్కువయై ఆభాషలయందలి పత్రికలయెడఆదరణ తక్కువగానున్నది. ప్రజాదరణతక్కువగా నుండుటమాత్రమేగాక ప్రభుత్వాదరణకూడ తగినంత లేదనియే చెప్పవలసియుండును. పత్రికలను ప్రచురించుటకు అనుమతిలభించువిషయమునతీర్థాలో పత్రికలను ప్రచురించుటకు దొరకునంత సులభముగా తెలుగులో ప్రకటించదలచిన పత్రికలకు అనుమతి లభించుటలేదు.

ఇంకొకయంశము. మద్రాసురాష్ట్రములో పత్రికలవిధానము చూచినచో, ప్రభుత్వముపై అంత తీవ్రవిమర్శనలనుజేయు పత్రికలను ఆక్కడి ప్రభుత్వమువారెట్లుసహించగలుగుచున్నారాయని ఆశ్చర్యముకలుగును. అవిమర్శనలముందుమనపత్రికల విమర్శనలు చాలసామాన్యమైనవని చెప్పదగును. కాని మన రాష్ట్రములో పత్రికల ప్రచురణకు అనుమతిచిక్కుట మద్రాసురాష్ట్రమందెంత సులభమో అంతసులభము కాదనుకొందును.

విద్యావ్యాప్తికి, ముఖ్యముగావయస్సుమీరినవారి. విద్యావ్యాప్తికి వార్తాపత్రికలు పటుతరసాధనములు. ప్రభుత్వమువారు వార్తాపత్రికలు న్యాయముగ పనిచేయువిషయమున అనుమానదృష్టిని చూపక ప్రోత్సహించుటవల్ల వారువిద్యావ్యాప్తికి తోడ్పడినవారగుదురు.

ముల్కీకి అవకాశము

నవాబ్ వలియుద్దౌలాబహదర్‌గారు కీర్తిశేషులగుటచే ప్రభుత్వమంత్రివర్గమందు ఖాళీయైన వారిస్థానమునకు యెవరిని నియోజించెదరు అని హైదరాబాదీయులు కుతూహలముతో వేచియున్నారు. ఈ స్థానముయొక్క నియామకమును గూర్చి యిపుడుయింతకుతూహల మెందుకనగా, ప్రభుత్వాధికారములయందును ఉద్యోగములయందును మొదటిఅవకాశము ముల్కీలకీయవలసినదని సూచించుచు మ. ఘ. వ. నిజాంప్రభువుగారు ఫర్మాను నిచ్చినతర్వాత మంత్రిపదవులలో మొదటఖాళీయైనది నవాబ్ వలియుద్దౌలా బహదరుగారు అనుభవించినపదవి. హైదరాబాదీయులు యీపదవికి ముల్కీయైనవారే నియమించబడవలెనని కోరుచున్నారు. ప్రస్తుతము ముల్కీలలో యీపదవికి యెవరుతగినవారను విషయమునకొంతమంది పేర్లనుముల్కీఉద్యమనాయకులు సూచించియున్నారు. వీరిలో రాష్ట్రీయులలో అందరివిశ్వాసముగలవారిని నియోజించుట కష్టమైనపనికాదు. కాబట్టి సర్వవిధముల యీపదవికి ముల్కీ నియమించబడినయెడల మ. ఘ. వ. ప్రభువుగారి ఫర్మానుఆచరణలో అమోఘమైనదగును.

యువరాజుగారి వేట ప్రయాణము

యువరాజును వాలాషాన్ హజరత్ బరీహద్ బహద్దర్‌గారు వేటకొరకై వెళ్లనున్నారని తెలియుచున్నది వీరు వెంకటాపూర్, కొరగూడ జెస్లియారస పాల్వంచా. మెలుగూ, నర్సంపేట యీయూళ్లలో నివసించుచు వేటగావించెదరని తెలియుచున్నది

ఇంకొక యూరపీయాధికారి

మహారాజా సర్ కిషన్ ప్రసాదు బహద్దర్ శాదెమా హూకత్ సర్కార్ ఆలీ సదరులుగారు యూరపీయులగు మిస్టర్ మెకంటేర్ గారిని కౌర్ ఖానాల మొహతమీంపదవియందు నియమించ సంకల్పించినట్లు తెలియుచున్నది.

నిజాం రాష్ట్రములో గోధుమపంట

౧౩౪౩-౪౪ వ ఫ॥ రెండవ నివేదిక

(౧౯౩౩-౧౯౩౪లో అంతమగు అయిదేండ్ల సరాసరి పోల్చినచో, యీరాష్ట్రమందలి గోధుమపంటక్రిందనుండు భూమి సేద్యము మొత్తము యిందియాలో అదేసంవత్సరమందు [illegible] ౧౦౦౦ ఎకరములకు ౩౮ ఎకరముల ప్రమాణముండెను)

ఇదిరెండవనివేదిక. ఇందు నిర్ణయముచేయబడిన విస్తీర్ణము, పైరుయొక్క యప్పటిస్థితియు తెలుపబడియున్నది.

గోధుమలుచేయబడినవిస్తీర్ణము ౧,౦౪౧,౯౮౩ ఎకరములు గత సంవత్సరములో యిదే కాలములో ౧,౨౪౦,౯౮౮ ఎకరములలో గోధుమ వేయబడెను. [illegible] గోధుమలు [illegible] ఎకరములు, [illegible] ఎకరములకు [illegible] ఎకరములు [illegible]

ఈ [illegible] సమయములో [illegible] [illegible] సామాన్యముగా పైరు చక్కగా వృద్ధిపొందుచున్నది. ఔరంగాబాదు జిల్లాలోను, అక్కడక్కడ పర్భణి, బీదు జిల్లాలలో కొంతభాగములోను [illegible] గోధుమలకు [illegible]

వెలిబాధవల్ల ముసల్మానులగుట

చింతలకుంట సరూర్‌నగర్.
(మావిలేఖరి)

[illegible] సంవత్సరములుగల [illegible] యువకుడు ౭౦ సంవత్సరముల [illegible] ఒక మాదిగవిధవతో చేరగా ఆమెగర్భవతియయ్యెను. ఆమె వయస్సు ౨౦ [illegible] కులమువారు వెలివేసిరి. [illegible] మహమ్మదీయమతమునుస్వీకరించి ౨౯ మార్చి ౧౯౩౫ శుక్రవారమునాడువివాహమాడిరి అంటబాధతో హిందూమతము బాధపడిపోయినది.

పాపన్నపేట రాణిసాహెబాగారు

కుమారుని పెండ్లివిందులు

౨౪ మార్చి ౧౯౩౫ ఆదివారమునాడు బేగంపేటలో పాపన్నపేటసంస్థానం రాణిసాహెబాగారు తమకుమారుడగు రాజా రామచంద్రారెడ్డిగారు గద్వాలమహారాణిగారి కుమార్తెయగు రాణి అమ్మాయమ్మగారిని వివాహమైనసందర్భమున గొప్పగొప్పవారికి విందుచేసిరి బంగళా మనోహరముగ అలంకరించబడియుండెను. చిత్రవిచిత్రములగు మందులుకాల్పబడెను మెస్మరిజంపనులు అద్భుతముగచేయబడెను హైదరాబాదులో సుప్రసిద్ధులగు పెద్దలువచ్చిరి రాజా ప్రతాపగిర్‌గారును, రాజా రామదేవరావుగారును (వనపర్తి)గారును, నవాబు షౌకతుజంగ్ బహాదరుగారును, రాజాబహదర్ వెంకటరామారెడ్డిగారును కుందన్లాలుగారును, టాప్కూయదంపతులును, కర్నల్ సుల్తానయార్జంగ్ గారును దివాన్ బహదర్ యస్. అరవముదయ్యంగారును, జి. రఘునాథమల్ గారును, యస్ శ్రీనివాసాచారిగారును, బద్రుద్దీన్ గారుకూడ విందునలంకరించియుండిరి వయనితోకూడ విందుకువచ్చినవారందరి ఫోటో దీయబడెను

సోమవారము ౨౫ మార్చినాడు సాయంకాలము ౪ గంటలకు ఆదేబేగంపేట [illegible] విందు [illegible] హైదరాబాదు నిజాం దాబానులనుండి గొప్పగొప్ప స్త్రీలు ఈ అల్పాహారవిందుకువచ్చిరి, పాపన్నపేట రాణిసాహెబాగారు వారందరికిస్వాగతమిచ్చిరి. వచ్చినవారిలో మెహదీయార్జంగుగారి బేగంసాహెబాగారును, రాణి అంబాబాయి రాజ్ బహదురుగారును, చింపోలిరాణిగారును, రావ్ రాంభా యిపేట్ గారును, టాస్కర్ సతిగారును, కరణ్ సక్కర్ సతిగారును, బలాఉద్దీన్ సతిగారును దస్తూర్ సతిగారును, [illegible] గారును, యస్. అరవముదయ్యంగారి సతియు, పి. శ్రీనివాసాచారిగారిసతియు, డర్ పి. [illegible] గారిసతియు, [illegible] చీనాయిగారి సతియు, [illegible] సతియు, [illegible] గారిసతియు, [illegible] గారిసతియు, [illegible] గారిసతియు ముఖ్యులు.

నిజాంసాగర ప్రారంభోత్సవము

చీఫ్ యింజనీరుగారి ఉపన్యాసము

చీఫ్ యింజనీరుగారు నవాబ్ అలీ నవాజ్ జంగుబహాదరు గారు ఈ జలాశయ ప్రారంభోత్సవమును [illegible] హె. ఇ. హె. నైజాం ప్రభువుగారు ఆ ఉత్సవమును అలంకరించినందులకు [illegible] కృతజ్ఞతా వందనములు [illegible].

[illegible] నిర్మించుటకు పంటకాల్వల విధానమును [illegible] చెప్పుచు [illegible] పంటలు పండించుటకు అక్కరగా [illegible] పంటకాలువల సౌకర్యములు ఏర్పరచుట [illegible] నిర్మాణ కార్యమును [illegible] అంతకంతకు [illegible] పంటకాలువల యేర్పాటు [illegible] చెప్పిరి.

హి. ఇ. హె. ప్రభువుగారి పరిపాలన దయాపూరితమైన ప్రభుత్వము [illegible] ప్రపంచము [illegible] గొప్ప [illegible] నిజాంసాగరము [illegible] గొప్ప సంవత్సరముల [illegible] ఇది యొక ప్రపంచ [illegible] గొప్ప [illegible] చెప్పిరి.

నైజాంసాగరము [illegible] చదరపు మైళ్ళ [illegible] చేయును. [illegible] రాష్ట్రములో [illegible] ౧౫౫౦ అడుగులు. ఇందులో ౩౦౦౦౦ ఘనపరిమాణముగల [illegible] చదరపు మైళ్ళయి [illegible] ప్రవాహముగా [illegible] యొక్క [illegible] ౫ [illegible] గేట్లు [illegible] అపూర్వబుద్ధి యున్న [illegible] ప్రారంభము పూర్తి [illegible].

పెద్ద కాలువ మొదట [illegible] ౯౦ మైళ్ళు [illegible]. ఈ పెద్ద కాలువకు ౧౧౧౦౦ పెద్దకాలువలును చిన్నకాలువలును గలవు. [illegible] ౨౭౫౦౦౦ యెకరముల భూమిని సాగుచేయును. [illegible] గ్రామములు [illegible] గలవు.

ఈనిర్మాణమంతయు హి. ఇ. హె. నైజాం ప్రభువుగారి [illegible] భక్తి విశ్వాసములుగలవారి ప్రజలచేతనే చేయబడినది. ఈనిర్మాణములో యంత్రసాధనములు సాధ్యమైనంతతక్కువగ ఉపయోగించబడినవి [illegible] చేయుచుండుటవల్ల హి. ఇ. హె. నైజాంగారి ప్రజలలో [illegible] పనిని [illegible] ౨౦౦౦౦ మందియు, కొలువులపనులలో ౨౦౦౦౦ మందియు పనిచేయుచుండిరి.

ఈనిర్మాణమునకు [illegible] ౧౦ [illegible] అనగా [illegible] నిర్మాణమునుండి [illegible] ప్రజలకు గలుగు లాభములు [illegible] కాలువలనుండి హైడ్రోయెలెక్ట్రిక్ [illegible] వచ్చును. [illegible] నిర్మాణమునకు [illegible] ఈనిర్మాణము [illegible] సంపద వృద్ధియగు [illegible].

కడ్యాల చీఫ్ యింజనీరుగారు నిజాంసాగర్ ప్రాజెక్టు [illegible] ప్రజలకు [illegible] ప్రాజెక్టులు [illegible] ప్రజలకు [illegible] చెప్పిరి. [illegible] ప్రాజెక్టు [illegible].

[illegible] ప్రభువుగారు [illegible] దీర్ఘాయురారోగ్యములతో

నిజాంరాష్ట్రాంధ్రుల స్థితి చూడుడు

ఆంధ్రోత్కళ సరిహద్దు సమస్య

దేశపాండ్యా సుబ్బారావుగారి ఉపన్యాసము

బొంబాయి మార్చి ౨౮:—

ఆదివారము సాయంత్రము ౫-౩౦ గంటలకు బొంబాయి ఆంధ్రమహాసభలో ఆంధ్రమహాసభాధ్యక్షులై [illegible] సందర్భమున బొంబాయిలో [illegible] దేశపాండ్యా సుబ్బారావుగారు ఉపన్యసించుచు [illegible] ఉత్కళరాష్ట్ర నిర్మాణములో బరంపురము చేర్చుటచే ఆంధ్రులకు [illegible] ఉపన్యాసము [illegible] ఆంధ్రులు [illegible] రాష్ట్రములో [illegible] [illegible] ఆంధ్రుల ఆత్మ [illegible] సంఖ్యాకులైన [illegible] గల [illegible] ఉత్కళసాంఘికులు [illegible] ఆంధ్రులను చేర్చుటవలన [illegible] ఉత్కళులకే [illegible] అల్పసంఖ్యాకులైనప్పటికి తప్పక తమ

నదియు, ఉత్కళములో నదీఖండ ఆంధ్రులు చేరుటవల్ల ఆంధ్రరాష్ట్రమునకు గొప్ప [illegible] గాక ఉత్కళములో [illegible] ఆంధ్రులు [illegible] ఆంధ్రమునకు [illegible] భయపడిరి. నిజాము, మైసూరు ఆంధ్రులను తెమ్మాన్లు రుచుకు తప్పు [illegible] కాలము, తప్పక వచ్చునని దూషించిరి. ఉత్కళరాష్ట్రములో చేర్చుటకు [illegible] ప్రస్థితికి [illegible]. ఉత్కళరాష్ట్రములో [illegible] కృషి [illegible] సంస్థలకు [illegible] అనుకూలములు [illegible] రాష్ట్రమునకు [illegible] ౫౦ సంవత్సరముల [illegible] చెప్పిరి. ఆంధ్రమహాసభ [illegible] తో సభముగిసెను. మాకురాగా [illegible] పనాకొరి [illegible] కొన్నిగారి [illegible] మను ముగిసెను. (ఆంధ్రపత్రిక)

రాజాబహదర్ వెంకటరామారెడ్డి గారు

పీరు మహాఘనతవహించిన నిజాంప్రభువుగారితో కూడ నిజాంసాగర్ ప్రారంభోత్సవమునకు పోయియుండిరి. [illegible] తిరిగి నిన్నటిరోజు హైదరాబాదుకు వచ్చినారు.

పయినుదహరించిన [illegible] ప్రతిపక్షము [illegible] లు జరుపుటకు యేర్పాటు చేసినారు.

హైదరాబాదు

బజారు ధరలు

(కోడారపు లక్ష్మీనరసయ్యా ఉస్మాన్‌గంజి)

౩౧-౩-౧౯౩౩

		పల్లానికి	రు. అ.
గోధుమలు తెలాల్య	మొదలు	,,	18-0-0
	వరకు	,,	13-8-0
బియ్యము దొడ్డువి	మొ॥	,,	18-12-0
	వరకు	,,	14-0-0
,, వానకరాంలు క్రొత్తవి	మొ॥	,,	17-0-0
,, డిటో పాతవి	మొ॥	,,	17-4-0
,, కేచిసాంబారులు క్రొత్తవి		,,	16-12-0
,, రామసాగరాలు క్రొత్తవి		,,	13-12-0
	వరకు	,,	14-0-0
,, పిహోడీలు	మొదలు	,,	27-0-0
	వరకు	,,	28-0-0
కందులు	పెద్దవి	,,	10-4-0
,,	చిన్నవి	,,	10-0-0
కందిపప్పు	పెద్దది	,,	13-8-0
	,,	,,	13-12-0
,,	చిన్నది	,,	13-4-0
పచ్చపెసలు		,,	10-0-0
పెసరపప్పు		,,	14-0-0
నల్లపెసలు		,,	7-8-0
	,,	,,	8-0-0
మినుములు		,,	8-14-0
మినప పప్పు		,,	15-0-0
	,,	,,	15-4-0
ఉలవలు		,,	7-4-0
జొన్నలు		,,	9-8-0
,,	,,	,,	9-12-0
శెరిసెనగలు		,,	12-0-0
	,,	,,	12-4-0
సెనగలు		,,	10-4-0
	,,	,,	10-6-0
సెనగపప్పు		,,	13-4-0
వప్పు		,,	12-0-0
తప్రుమ		,,	4-0-0
పత్తిగింజలు		,,	7-8-0
అలచందలు		,,	11-4-0
ఆముములు		,,	8-8-0
బబ్బాఫాలు	మొ॥	,,	9-8-0
బెల్లము		,,	18-0-0
ఎఱ్ఱచక్కెర		,,	19-8-0
తెల్లచక్కెర		,,	13-0-0
మ్రదాసు చక్కెర	దొడ్డువి	,,	13-4-0
వేరుసెనగగింజలు చిన్నవి		,,	16-8-0
పసుపు		,,	18-0-0
మిరపకాయలు	మొదలు	,,	35-0-0
	వరకు	,,	26-0-0
చింతపండు	మొ॥	,,	11-0-0
క్రొత్తది	వరకు	,,	11-8-0
మొంతులు మంచివి ౧౬ సేరకు			2-4-0
ఆల్లం ౧౭ సేర్లకు	మొదలు		1-8-0
వేరుశెనగనూనె ౧౭	,,		3-12-0
నెయ్యి ౪౦	,,		50-0-0
తెల్లగడ్డలు ౧౭	,, మొ॥		1-4-0
ఎఱ్ఱగడ్డలు	పల్లా ౧కి మొ॥		2-12-0
	వరకు	,,	3-8-0

నిజాంసాగర్ ప్రారంభోత్సవము

మ. ఘ. వ. ప్రభువుగారు జరుపుట

శ్రీనిజాం ప్రభువుగారు ౨౦మార్చి ౧౯౩౩ నాడు రాత్రి ౧౨ఘంటలకు నిజాంసాగరు వెళ్లియుండిరి. ఉదయము తొమ్మిదిఘంటలకు నిజాంసాగర్‌కు ప్రభువుగారు చేరిరి. ప్రభువుగారు వెళ్లకపూర్వమే నవాబ్ ఆలీనవాజజంగు బహాదర్ ఛీఫు యింజనీరు, పి.డబ్ల్యు. డీ గారు వెళ్లి అక్కడి రాజసన్మానమునకై తగుఏర్పాటులు గావించిరి. రంగురంగులపతాకములతో విరాజిల్లు రాజవీథుల వైభవము సొంపుగానుండెను. హెడ్ స్లూజు పయి అందమైనపరచు చేసియుండెను. ఫొటోస్వీకర్తు, దూరమునకువినబడునట్టి యంత్రములు అమర్చబడియుండెను. అక్కడికివచ్చువారిని ఆహ్వానించుటకై నిజాంసాగరు సూపరింటెండెంటు యింజనీర్ అగు మిస్టర్ యంగ్‌హోల్కా అసిస్టెంటు ఛీఫుయింజనీరు అగు న.సి. స్ట్రీహాల్ గారు మిస్టర్ సి.పి. దలాల్ గారు, మిస్టరు దిల్ దారుఖాన్ గారు మిస్టరు వి. పాపయ్యా గారు ఏర్పాటుగావించుచుండిరి. శ్రీప్రభువుగారి అగమనసందర్భమున స్వాగతబ్యాండు వాయిద్యము మ్రోగించిరి. నవాబు అలీనవాజజంగుగారు అభివందనముచేసిరి. దానికి తరువాత కొన్ని మాటలు ప్రభువుగారు చెప్పిరి. అనంతరము ప్రభువుగారు ఒక విద్యుత్తుమరను నొక్కిరి. సాగరముయొక్క కాల్వలలో జలము ప్రవహింపసాగెను. అనంతరము మంత్రులాధిపతులు, సమీపకంట్రాక్టర్లు ప్రభువుగారికి నజర్ యిచ్చిరి. అనంతరము ఘ. ౧౧ లకు కామారెడ్డికి వెళ్లిరి. శ్రీమహారాజా సర్ కిషన్‌ప్రసాదు బహదర్ గారున్నూ రాజులు వెంబడించియుండిరి. ఉత్తరరక్షణ ఖవారి ఏర్పాటులు చక్కగా జాగ్రతగా ఉండెనని తెలియుచున్నది.

సంస్థానములలో ప్రజల సమావేశము

[illegible] మార్చి ౨౩ —

సమావేశమునందు ఇదివరకు చర్చింపబడిన విషయ ములు ఇండియా సంస్థానముల ప్రజలు, ముఖ్యముగా ఫెడరల్ శాసనసభకు సంబంధించిన ఇండియా సంస్థానముల ప్రజలు, చర్చించి స్పష్టనిర్ణయములను గావించి రి. తీర్మానములు, త్వరలో, తెలుపబడినవారికి తెలియ చేయుదురు.

భారత ఫెడరేషనులో చేరువిషయమై పూర్వా భిప్రాయము మారలేదని ఈ సమావేశము స్పష్టపరచుచున్న ది. సంస్థానములు ఫెడరేషనులో చేరవలెనని ఇండియా బిల్లులోని క్లాజులలో ఎట్టిమార్పుల చేయవలెనో విచారిం చుటయే సమావేశముయొక్క ముఖ్యోద్దేశ్యము.

నిజాంరాష్ట్రపు గొప్పయీతగాడు

బొంబాయి, మార్చి ౧౯ —

సయ్యదుమహమ్మదుఅలీ అను హైదరాబాదు రాష్ట్రనివాసి ౧౯౩౧ సంవత్సరములో హైదరాబాదులోని హుస్సేనుసాగరు చెరువులో ౫మైళ్లు ఈదినాడు. అనగా ౨౦మైళ్లు ౧౦౪ గంటలలో ఈదినాడు.

౧౯౩౨ సంవత్సరములో హిమాయత్సాగరు చెరువులో ౩౦ మైళ్లు ౧౧ గంటలలో ఈదెను.

ఇతడిప్పుడు బొంబాయిదగ్గర సముద్రంలో అపోలోబందరురేవు ౧౮ మైళ్లు ౫ గంటలలో ఈదెను. ఉదయం ౧౧ ౩౦ గంటలకు సముద్రములోదిగెను. సాయం కాలము ౪-౩౦ గంటలవరకు ఈదెను. ఈదుచుండినకాలము లో మాత్రము రెండుసార్లు గుడ్లుతినెను. అతనివెంటనున్న మ ధ్యవర్తులు గ్రుడ్లు అతనినోటిలోపడవేయుగా నతడు తినివే సెను. గమ్యస్థానము మొదటనుండి చివరకు ఒక్కతీరునఈదు చుండెను.

ఇతడిప్పుడు యూరోపుఖండమునకు వెళ్లదలచియు న్నాడు. ఇంగ్లాండుకు (ఫ్రాన్సు)నమధ్యనున్న ఇంగ్లీషు చానలు ఈదినవారు అనేకులు ఇదివరకుగలరు. ౧౩ గంటలలో ఈ ద్న వేగంగా ఈదినవారులేరు. కానియితడు౧౦ గంటలలో నే ఈదగలననుచున్నాడు.

మైసూరురైతుల కష్టవిచారణ

రైతుల కష్టనివారణముల నరయుటకు మైసూరుప్రభుత్వ మువారిదివరకే రెవిన్యూఅధికారులతోకూడిన సంఘమును ని యమించిరి, సంఘమువారు కష్టపరిహారమునకు అనుసరించు ఉపాయములను నిర్ధారణచేయుదురు.

ఏప్రియల్ నెలలో సంస్థానమునందున్న బీదవారంద రు సమావేశమగుటకు ఏర్పాటుచేయవలయునని సంస్థాన ప్రజల ఫెడరేషన్ వారు సంకల్పించిరి. వ్యవసాయకష్టపరిహార సంఘమువారి నిర్ధారణలను అనుసరించుమనటులు తెలియు చున్నది.

మైసూరుజిల్లాలో పంటపండక ఇబ్బందిపడుచున్న వారు ౪౦౦౦ మందిగలరు. వీరికిసహాయము చేయుటకుగాను మైసూరుజిల్లాబోర్డువారు రు ౨౫౦౦౦ మంజూరుచేసిరి.

మైసూరు అధికారులకు దివాను హెచ్చరిక

మైసూరు ప్రభుత్వోద్యోగుల సంఘవార్షిక సమా వేశమున సర్ మిర్జాఇస్మాయిల్ గారీ క్రింది హెచ్చరిక గా వించిరి:—

"తన కష్టనివారణముల చెప్పుకొనుటకు రైతుకు నోరు లేదు. రైతు క్షేమమును కన్నులకు అందుచే ఎక్కువ శ్రద్ధ [illegible] రాజకీయసాంఘిక వ్యాపార విషయములందు [illegible] పరిపాలనాకార్యనిర్వహణమునకు అవ [illegible] అవసరము. ప్రభుత్వోద్యోగి [illegible] కాదు. [illegible] ఆలోచించి కార్యము [illegible]

జగ్గంపేట జమీందారిణిపై పరువునష్టపు దావా

నష్టపరిహారము అడుగుట

నష్టపరిహార మీయవలసి వచ్చుట

కాకినాడ(సిన్నిహాల్ సబుజడ్జి పి. కుమారస్వామిపిళ్లె గారు గతశుక్రవారమునాడు రావుబహదూర్ పెద్దాపురం వెంక టకృష్ణారావుపంతులుగారు మూడువేలరూప్యముల చిల్లరసొ త్తము పరువునష్టమునకై జగ్గంపేటజమీందారిణీగారిపై దాఖ లు చేసిన సివిలుదావాలో తీర్పుచెప్పిరి

వాది రిటైర్డుడిప్యూటీకలెక్టరు. వీరుజగ్గంపేటయెస్టేటు నకుదివానుగా ౧౯౩౦ సంవత్సరము నవంబరునెలలో పదిసం వత్సరములవరకు పనిచేయుషరతుపైని నియమింపబడిరనియు, కాని ౧౯౩౩ సంవత్సరము ఏప్రిలునెలలో జమీందారిణీగారు వీరినిదివానుపదవినుండి డిస్మిసుచేసిరనియు అందువలన వారికి పరువునష్టము మున్నగునవి కలిగెననియు, పరువునష్టమునకై పరి హారమిప్పించవలెననియు వాదితరపున వాదింపబడెను.

ప్రతివాదితరపున వాదినిదివానుగా నియమించినపుడు ఎట్టిషరతులేకయే నియమించిరనియు, పదిసంవత్సరముల షర తు పెట్టబడలేదనియు, వాదియెస్టేటుపరిపాలన క్రమముగా చే యనందువలను, ప్రతివాదిణియొక్క ఉత్తరువులను తిరస్కరించినందువల నను మున్నగుకారణములచే వాదిని దివానుపదవినుండి తొల గింపవలసివచ్చెననియు ఈవ్యాజ్యము అక్రమముగా ప్రతివా దిని కష్టములపాలుచేసి ధనసంపాదనకలుగజేయు దురుద్దేశముతో పెట్టబడినదికావున వాదిచే ప్రతివాదికి పరిహారమిప్పించవలె ననియువాదింపబడెను

జడ్జీగారు వాదినియామకము పదిసంవత్సరముల షరతు పైజరిగెనని చెప్పుటకుతగినసాక్ష్యములేదనియు ఆటివరకు లేన పుడు ప్రతివాదితనయిష్టమువచ్చినపుడు వాదినితొలగించుటకు అధికారములనియు వాదియెస్టేటుపరిపాలనను క్రమముగాచేయక జమీందారిణీగారిఆజ్ఞలను కొన్నివిషయములందు ఉల్లంఘించుచు బచే వాదినితొలగించుట అన్యాయము, అక్రమముకాదనియు అభిప్రాయమునువెలిబుచ్చుచు వాదిపెట్టినదావానుఖర్చులతో సహాడిస్మిసుచేసిరి. వాదిదురుద్దేశముతో యీదావానుచేసెనని నిర్ణయించి వాదిప్రతివాదికి రూ ౫౦౦లు పరిహారముగా ఇ చ్చుకొనవలెనని ఉత్తరువుగావించిరి

వాదితరపున ఎమ్ ఎల్ నారాయణరావుగారును ము నుపట్ల అచ్యుతరామయ్యగారును వాదించిరి

(ఆంధ్ర)

దేవుని పెండ్లికి తగాదా

నాసిక్ మార్చి ౨౦ —

"కాలారాం దేవాలయములోనికి హరిజనులను రాని య్యకపోయినను. రధమునులాగుటకు వీరికి అవకాశమొసంగక పోయినను దేవాలయముఎదుట సత్యాగ్రహముమరల ప్రారం భింపవలెను" అని నాసిక్ జిల్లాహరిజనులు సోమూగాయ క్వాడుగారి అధ్యక్షతనుసమావేశమై తీర్మానించిరి

హరిజనులలోయువకులు వీరివిషయమై ముందంజవేయ వలెనని సభవారుకోరియుండిరి తక్కినవిగ్రహములతోపాటు ర ధమును లాగుఅవకాశముతమకుకూడ యొసంగవలెనని వీరుకో రిరి హరిజనులను లోనికరానీయక కాపురథోత్సవముహిందు వులకే ఉద్దేశింపబడినదని వీరివాదము

ప్రతిసం॥ సనాతనులకు, హరిజనులకుదీనివిషయమై పే చీనప్పుడున్నది ఉభయులుపట్టుదలతో నున్నారు క్రిందటి సం॥ కొట్లాటవరకురాగా పోలీసువారువచ్చి శాంతినెలకొ ల్పిరి ఈసం॥ అప్పటికప్పుడే ఉభయులుసిద్ధముగానుండిరి

నిమ్నజాతి బాలుర స్కూలుజీతములు లేకుండ జేయుట

పశ్చిమ గోదావరిజిల్లాబోర్డు సాధారణ సమావేశము ఈనెల ౧౭వ తేదీని కొవ్వూరునందు జరిగియుండెను.

బోర్డువారు, సమావేశమందు, ప్రభుత్వమువారివద్దనుం డి హరిజనులకు స్కూలుజీతములు లేకుండచేయు విషయము లో సదరుఆర్డరు బోర్డువారు లేకుండనిమ్నజాతిబాలురందరకు వర్తింపవలెనని వెల్లడియైన యుత్తరువునుగురించి ఆలోచిం చి, ఆప్రకారము ఆదిఆంధ్రబాలురకొక్కరికేగాక నిమ్నజా తులబాలురకందరకునుకూడ జీతములు లేకుండ విద్య యొసంగుటకు తీర్మానించిరి. ఇటుతీర్మానించుటవలన ఇదివ రలో ఆదిఆంధ్రబాలుర జీతములు మాఫుటవలన తగ్గించిన రూ. ౧౧౦౦/-కుతోడు పైతగ్గింపువలన వచ్చు రూ. ౪౯౦ త గ్గింపునష్టము కూడ భరించుటకంగీకరించిరి.

(ఆంధ్ర)

బికనీరు సంస్థాన ఆయవ్యయ పత్రము

బికనీరుసంస్థానపు ఆసెంబ్లీలో సంస్థాన మంత్రి బడ్జె టును ప్రకటించెను.

ఆర్థికదుస్థితిప్రారంభింపకముందు ౧కోటి౨౫లక్షల రకందల ఉపాయాసాయములు ఆదాయము ఆర్థికదుస్థితి ప్రా రంభమైనప్పటినుండియు ఆదాయము పడిపోయెను. ౧౯౩౨-౩౩లో వచ్చిన ఆదాయము ఇంతవరకు బికనీరు సంస్థానమున లభించియుండలేదు.

౧౯౩౪-౩౫లో జోద్పూరు, బావలనగరు సంస్థానము లవద్దనుంచి గైకొనిన ౫౫లక్షలఋణముతీర్చివేసెను. ఋణము కొఱకు నిర్మాణమునకై గైకొనబడినది.

౧౯౩౪-౩౫లో సైనిక సివిలు ప్రభుత్వాధికారులజీత ములలోకోతను పునఃస్థాపించుటకు రాజాగారనుమతించిరి. ఆర్థిక దుస్థితివలన ౧౯౩౧లో జీతములలోకోత, అవసరముగ్యాను ఇప్పు టినుండి పూర్వపు జీతము లొసగబడును

౧౯౩౪-౩౫లో ఆదాయము

౧కోటి ౨౫లక్షల ౫౨ వేలు సాధారణాదాయముగా చ్చునని అంచనావేయబడినది ౦లక్షల౫౩వేలు ఇతరాదాయ ము మొత్తము ౧కోటి ౨౬లక్షల ౫వేలు.

వ్యయము —సాధారణవ్యయము ౯౭లక్షల ౩౯ వేల రూపాయలు ఇతరవ్యయము ౨౫లక్షల ౫౮వేల రూపాయలు, అదిగాక ఋణముతీర్చుటకై ప్రత్యేకింపబడినది ౧౧ లక్షలు. రిజర్వుఫండుకై ప్రత్యేకింపబడినవి ౧౦లక్షలు.

మహారాజాగారివ్యయము —మహారాజాగారు వారి ఉ ద్యోగుల చరిత్రప్రసిద్ధమగు ఉత్సవములలో పాల్గొనుటకై ౧లక్ష ౧౦వేలు బడ్జెటులోనేర్పాటుచేయబడినవి మహారాజాగారితో పోవు ఉద్యోగులు మహారాజాగారి విమానములో ఎక్కి త్రచేయుటకొనుటకై బడ్జెటులోనుండు ఒసగు మొత్తము ౨౨వేల రూపాయలు.

ప్రకటన

రాజాశివరాజబహదరు ధర్మవంతు ఎస్టేటు కమిటీకచ్చేరియండి

ఈప్రకటనద్వారా తెలియజేయుట ఏమ న—యీ యిలాకలోని సూలిపేటమస్తేదారు లగు అందిజీ కిషన్ రావుగారు తా॥ ౧౭ ద్రై వరి ౧౩౪౪ ఫసలీనాడు చనిపోయినారు. వారికుమా రులు తమతల్లి రాధాభాయి విలాయతుద్వారా విరాసతుకొరకు దరఖాస్తు యిచ్చియున్నారు. కా వున ఎవ్వరికైన ఉజరుఉండినట్లైన ఈ నోటీసు జారిఅయిన మూడువారాలలోపల మాదఫ్తరము లో తమఉజర్దారీ చేయవలెను. అటుకాకుండిగడువు దాటినపిమ్మట జాబితాప్రకారముసాక్ష్యమువగై రా తీసికొని కార్యవాయియొక్క తస్ఫియాచేయ బడును. అటుపై యెవ్వరి ఆక్షేపణముకూడ విచా రింపబడదు.

ఆజ్ఞచే

మోతెమద్ కమిటీసంరక్షము

౩౦ ఫర్వర్ది ౧౩౪౪ ఫసలి

జిల్లాల వార్తలు

రైతులు—నౌకర్లు

మెదకు తాలూక్దారిగారి ఆజ్ఞ

(ఒక విలేఖరి)

జోగిపేట; ౧౨-౬-౪౪

దువ్వం తాలూక్దారు గారి దౌరా

మెదకుమండలములోచేరిన ఆందోలు తాలూకాలోని జోగిపేటలో ౧౯౯ జూలైనుండి నేటివరకు ఆలీజనాబుదువ్వం తాలూక్దారుసాహెబుగారు మకాంచేసి చుట్టుపట్టుగ్రామముల భూములను, గ్రామోద్యోగులదఫ్తరములను పరిశీలన చేయుచున్నారు. నేడో రేపో దౌరా బర్ఖాస్తు కాగలదని తెలియుచున్నది.

జమాబంది

తహసీలు జమాబందిపనులు గడబిడలేమిలేకుండ చాల చురుకుగా జరుగుచున్నవి. దీనికి కారణము కచేరిలో ముఖ్యులగు క్రొత్తగావచ్చిన పేష్కారుసాహెబుగారి పట్టుదలయే యని చెప్పను.

జిల్లా అధికారి ఆగమనము

ఆలీజనాబు అవ్వల్ తాలూక్దారు సాహెబుగారు అందోలుతాలూకాలో కొన్నిగ్రామములకు మోటారుపైన వచ్చి రైతుసోదరులయొద్దనున్న నౌకర్లను యజమానులను పిలిపించి లెక్కలుగమనించి వారికీవిధముగ బోధించిరి.

"నౌకరీలను గురించి మీరు మీ యజమానుల యొద్దతీసుకున్న రూపాయలకు మిత్తి యివ్వ నవసరములేదు. మీరుఅసలురూపాయిలనిమిత్తమే నౌకరీ చేయవలెను. మిమ్ములనుయేమైనబాధించిన మాయొద్ద ఫిర్యాదిచేసిన బాధించినవారలకుతగుశిక్షవిధింతుమని" నౌకర్లుమిక్కిలి సంతసమొందిరి.

యజమానులు నౌకర్లకి అప్పటిగా జరుగువిధ మీదిగుణ యుదాహరణతో పొందుపరచుచున్నాను.

౧౫౦-౦-౦ రూపాయిలు నగదు.

౩౦-౧-౦ మిన్హా ఒకసంవత్సర వేతనము ధాన్యము కాక.

౧౨౦-౦-౦ మిగతబాకి యిందుకుప్రతిశత ప్రతిమాసమునకు నూటకొక్కరూపాయి చొప్పున

౨౧-౧౧-౦ ఒకసంవత్సరము మిత్తి.

౧౪౧-౧౧-౦ బాకి.

యీవిధము గాజరుగుచుండెను అని రైతు సోదరులు యెంత మొరపెట్టినను మీరు వారువేయుటలేదనుమాటయే గాని పాపము రైతుసోదరులు సాహుకార్లవద్ద మిత్తికితెచ్చి ప్రతివత్సరము సాహుకార్లకు మిత్తియిచ్చుచున్నారు. నౌకర్లకొరకై తెచ్చినఋణములిపుడు సాహుకార్లయొద్ద సొక్కపడి వారికి జలకుబద్ధులైయున్నారు, నౌకర్లకు నెలనెలజీతములిచ్చిన వ్యవసాయముపనులు జరుగుట కష్టముగాయున్నది. ఒక నౌకరుపని కొద్దిగాపున్న కాలములో నౌకరిచేయును. మిక్కుటముగుపనికటస్థించినొడలుకదిపించుట జరుగక వితనముతో రైతు మునిగిపోవుటయే. ఇకముందువ్యవసాయమునకు స్వస్తి చెప్పవలసినదేక దాయని కొందరువిచారములోయున్నారు. మండలాధిపతిగారు రయితుసోదరుల మేలుగానిక నౌకరులకష్టసుఖములకై జాలిపహించిరి; ఇకముందు నెలనెలజీతములనే యొసగుటకును సంవత్సరపుజీతముమయందుగా నొసగకుండుటకును హెచ్చరించిరి. ఇది మంచియాలోచనయే, నౌకర్లకు మంచిదె. కాని గతసంవత్సరపు అసుత్తి మాఫుచేయుటచే రైతులకు నష్టము గలిగినదనవచ్చును.

బంగారు నగల అపహరణము

గుల్బర్గా స్టేషనుసమీపములోని గ్రామమగు మోజే మంఫ్ జాగీరులో పీర్ బనపాప్ప అనువాడు కొంతగొప్ప బంగారు నగలను అపహరించినచోరము పై పట్టుకొనబడెను. కార్యాయి జాబితాప్రకారం జరుగుచున్నదని తెలియుచున్నది.

ప్రాతిశతఘ్ని గుండు ప్రేలుట

గొడ్డలికై తెచ్చుకొన్నగుండు

హైదరాబాద్ (దక్కన్): ౨౧-౬-౧౩౪౪:—

అత్రాఫ్ బల్దా జిల్లాలో మేడిచల్ తాలూకా పరిధిలోని కీసర జాగీరులో పోయినసంవత్సరము తీవ్రయుద్ధప్రదర్శనము జరిగెను. పెక్కు శతఘ్నులతో యుద్ధప్రదర్శనము జరుగుచుండు సందర్భమున కీసరగ్రామవాసియగు ఒకయువకుడు తనపొలము సేద్యముచేయుచు మారుచుచుండెను అనంతరము ఒకశతఘ్నిమందుగుండును, వడ్లసోమయ్య ను పొలమువాని లోఅపన్నుడు జరుగుచున్నట్లుగ నెల్లి తనసేద్యపుపొలమువద్ద ఛింతచెట్టుక్రింద గుర్తుగాపాతియుంచెను వర్షానంతరము ఆగుండును గొడ్డలిచేయించి ఉపయోగించునిమిత్తమై తనయింటలో సహా వచ్చి పగులగొట్టమునకై పగుల గొట్టగా అది ప్రేలి తనబలముకొలది నొప్పిని కొట్ట అదిపగిలి దేహముంతయును తుత్తునియలై అతడువిగతజీవుడాయెను. అతని స్నేహితులను గొప్పగాయములతగిలి స్పృహలేకుండపడిరి. బ్రతుకుటసాధ్యముగా తెలియుచున్నది. ఆగుండుపగిలి ఆయిను నిమిషము లవరకు గొప్పచప్పుడుచేయుచు చిన్నగుండ్లవర్షము కురియుచుండె. గ్రామజనము భయకంపితులైరి. గ్రామమునకు ఈప్రదేశము కొంత దూరమునందున్నందున గ్రామవాసులుమిగిలిరి. లేకున్న ప్రమాదము ఉండునది.



కంటిబాధ చెప్పటెట్లు?

కళ్లునీరుకమ్ముట మండుట, దురదలు, చిట్లించుట, తిరుగుట, కుల్ల, మసక, తలనొప్పి, నరములులాగుట, మందమగుచూపు, అలసట, చిన్న గొప్పతనము, హిస్టరియా, మూర్ఛ, నరముల దౌర్బల్యము, అక్షరములు పారుట, మసకబారుట, చదువునపుడు కునికిపాట్లు, ఎక్కువకాలము చదువ నిచ్చలేకుండుట, బడినుండి పారిపోవుట, తప్పుకొనుట, చదువునందు వెనుకంజవేయుట, పుస్తకముల మామూలుప్రకార ముంచుకొనకుండుట, (అట్లుగా వంపుగాగాని బహుదగ్గఱగాగాని లేదా బహుదూరముగా గాని యుంచుకొనుట.)

ఈపై లక్షణముల నశ్రద్ధజేయుచో రోగికి నీరవస్థతియు నరములదుర్బలత్వము, పనిచేయజాలమియు, మిక్కిలిబాధయు, వెనుకబడియుండుటయు, రెప్పలల్లార్పుటయు అలసటబడిన చూపును, కనురెప్పవెంట్రుకలు పూర్తిగానూడిపోవుటయే, కంటిచుట్టును నల్లనిచారలును, నీరుకమ్మి నేత్రములచుట్టును మడతలును, మందమైన కనురెప్పలును సంప్రాప్తమగును.

ఈపైలక్షణములు నేవైనయును సందేశము(అనగా నేత్రవైద్యుల సహాయమునుకోరుదుము)దెలుపును. పాఠశాలకుబోవు బాలకులుతమయుపాయ మును గుర్తించజాలని పసితనమునందుటచేనింగ్లాండు,అమెరికా దేశములయందు విద్యాచట్టమునేత్రవైద్య ప్రవీణులను, తల్లిదండ్రులను, నుపాధ్యాయులను, మనోనైతిక శారీరకారోగ్యముల కొంతవరకుకృశింపజేయు నీపైలక్షణముల నివారణచేయ నియమించుచున్నది.

దృష్టినరిగా నానక(నల్లబల్లపై నుండుదానిని చదువజాలక) చదువునందు వెనుకబడియుండు పలువురుబాలురు పాఠశాలయందు బండలనిపిలువ బడుచున్నారు. కానితోడిబాలురలో వెనుకబడియుండుటకు వారినేత్రములు సరిగా నుపయోగింపబడలేకుండుటయే కారణము.

పరిశీలనగల యుపాధ్యాయులకు, కొంతమందిబాలురు తలనొప్పిచే బాధపడుటయు, కునికిపాట్లు, నేత్రములగుండలి నరములబలము తగ్గిపోవుటచే గలుగు యలసట, తత్కారణమున సాయంత్రము రెండుగంటలగు నరికివచ్చు పావలింతలు, మామూలుగా గోచరించు సంగతులే. ఇట్టిసందర్భముల పిల్లవానిచే మానసికముగ పనిచేయించుట నేరసూపమగు యపాయము. ఏలయన నేత్రములు పైనజెప్పిన నరసంబధమగు రుగ్మతలకు కారణమై పిదప చికిత్సకు కష్టతరమైయుండును.

పైనచెప్పిన లక్షణముల గుఱించియు నేత్రవిషయమగు సంగతులును మాచే నుచితముగా సప్లయి చేయబడును అవి యుపాధ్యాయునిచే నేత్ర రోగముల కెఱయగు వరిని గుర్తింపజేయును. కంటికి శ్రమయెక్కువ లేకుండుటకై వారిని స్కూలులో నల్లబల్లకు దగ్గఱగా కూర్చుండబెట్టవలయును.

బాలురకై బ్రద్దలగునప్పుడు నలుసు వెగరబడకుండునట్టి "స్ప్లింటర్ లెనియల్ లెన్సెస్" సప్లయి చేయబడుచున్నవి. గావున సులోచనముల ధరించి యాటలాడు బాలురకు ప్రమాదవశమున బ్రద్దలయినను నివి సురక్షితములు.

హారి అండుకో
సులోచనముల వర్తకులు, నేత్రవైద్య ప్రవీణులు (లండన్)
124, జేమ్సువీధి సికింద్రాబాదు.

REG. No. N 45. | Reg. No. M. 2185



18

Printed and published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad Editor K. Rajakrishna Reddy